MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 12-04-2026



# అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
## అంగనవాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ
## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమ ప్రారంభోత్సవం

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన పోషణ్ పక్వాడా కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని అంగనవాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల అంగనవాడి టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో

02




## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:

ఖమ్మం నగరంలోని 34, 35, 36 డివిజన్లలో రూ.199 లక్షలతో బ్రహ్మంగారి గుడి అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. 33, 34, 36 డివిజన్ వాసుల పరిసర ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మార్కెట్ పై ఆధారపడి ఉన్న కుటుంబాలకు సౌకర్యాల మెరుగుదల

02




## ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు..
# భారీ బందోబస్తు



మెయిన్ పేజీలో

# అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

అదేవిధంగా జిల్లాలో 1840 అంగనవాడి కేంద్రాలు ఉండగా అందులో 501 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న 501 అంగనవాడి కేంద్రాలను శాశ్వత ప్రాతిపదికన త్వరలోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్ల జీతభత్యాల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి అవలంబించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అంగన్వాడీల సంక్షేమం కోసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందజేయడం జరుగుతుందని, గత ప్రభుత్వ హయాంలో రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రభుత్వం ఒక కొత్త జీవో తెచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేవిధంగా కృషి చేసిందని, ఆ ఘనత రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు దక్కుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. దీనివల్ల గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో త్వరగా నమోదు చేయవచ్చు అని, అంగనవాడి టీచర్ల పని భారం తగ్గించడానికి ప్రభుత్వ మొగ్గు చూపిందని, గతంలో అంగనవాడి టీచర్లు వారి కేంద్ర పరిధిలో నమోదైన లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను సుమారు 16 రిజిస్టర్లలో నమోదు చేయాల్సి ఉండగా వారి పని భారం తగ్గించి కాలానుగుణంగా అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు ప్రభుత్వం అందజేసిందని, క్షేత్రస్థాయిలో అంగనవాడి టీచర్లు కేంద్రాలలో నమోదైన గర్భిణీలు, బాలింతలు పిల్లలకు సరైన సమయంలో సరైన పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అంగనవాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను విస్తృతపరిచి అన్ని శాఖల సమన్వయంతో పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని, పోషణ లోప రహిత జిల్లాగా ఖమ్మం జిల్లా పేరు పొందాలని,టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ వల్ల డేటా సేకరణ, నివేదికల పంపిణీ మరియు లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము ప్రాజెక్టు, సెక్టార్ మరియు అంగనవాడి కేంద్ర స్థాయిలో పౌష్టికాహార విలువలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, ఈ 15 రోజులు నిర్వహించే రోజు వారి కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను, గర్భిణీలును



బాలింతలను భాగస్వామ్యం చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలతో పాటు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులపై నివేదిక అందజేయడం జరుగుతుందని ,దాని అనుగుణంగా భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు. ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్రాలలో నమోదైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎత్తు బరువులు తూచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా అప్లికేషన్లలో నమోదు చేసినట్లయితే అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం అనేది సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించడం జరుగుతుందని, దాని ద్వారా స్థానిక వైద్యాధికారుల సూచనల మేరకు న్యూట్రిషన్ రిహాబిటేషన్ సెంటర్ కు సిఫార్సు చేసి ప్రత్యేక పర్యవేక్షణ ఆ యొక్క పిల్లలపై పెట్టి సాధారణ స్థితికి వచ్చేవరకు అంగనవాడి టీచర్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పోషణ మాసం నిర్వహణ, పోషణ పక్వాడ నిర్వహణ, తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమే కాకుండా ఆ యొక్క వివరాలు మరియు ఆ ఫోటోలు ప్రభుత్వానికి అందజేయడంలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉండడం గర్వించదగ్గ విషయమని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి టీచర్లు ,హెల్పర్లు కేంద్రానికి వచ్చే లబ్ధిదారులకు పారదర్శకతతో కూడిన సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈరోజు అంగనవాడి టీచర్ల స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండు కోట్ల మూడు లక్షల 50 వేల రూపాయల విలువైన అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులకు నాణ్యత మరియు పారదర్శకత తో కూడిన సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎడిషన్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రామసాయం నరేష్ రెడ్డి, సిడిపివోలు, ఏసిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ నేత కుమారుడి లైంగిక వేధింపులు

**బాలిక బలవన్మరణం**

హయత్‌నగర్: కాంగ్రెస్ నేత కుమారుడి లైంగిక వేధింపులు తాళలేక ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. హయత్‌నగర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బర్రె రాజ్‌కుమార్ తన కుటుంబంతో కలిసి కుంట్లూరు హరిజనవాడలో నివాసముంటున్నారు. రాజ్‌కుమార్ కుమారుడు (15) కుంట్లూరులోని ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతడు తన తోటి విద్యార్థిని రితిక(15)ను ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా నిరంతరం వెంబడిస్తూ.. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. సదరు కాంగ్రెస్ నేత కుమారుడిని బాలిక తల్లిదండ్రులు మందలించినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. మనస్తాపానికి గురైన రితిక.. గురువారం ఆత్మహత్య చేసుకుంది. కాగా, రాజ్‌కుమార్ బెదిరింపులకు భయపడి కూతురు మృతదేహాన్ని తల్లిదండ్రులు సొంతూరు నాగార్జున సాగర్‌హిల్‌కాలనీకి తీసుకెళ్లారు. బాలిక తల్లి కేశవ ఫోన్‌లో ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. రితిక మృతిగల కారణాలపై దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకుంటామని సీఐ నాగరాజు తెలిపారు.



## సుద్దాల శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ

- నూతన చైర్మన్గా నియామకమైన దంతూరి మల్లయ్య గౌడ్
- వేద పండితులు అర్చకులు వేప నరసింహమూర్తి శర్మ,సరబోజు వెంకటేశ్వర చారిల వేద ఆశీర్వచనం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 11:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీకి నూతన చైర్మన్‌గా దంతూరి మల్లయ్య గౌడ్ నియామకం గ్రామస్థుల్లో ఆనందాన్ని కలిగించింది. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం ఆయన కృషి చేయాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామక కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు వేప నరసింహమూర్తి శర్మ, సరబోజు వెంకటేశ్వర చారిల వేద ఆశీర్వచనాలు అందజేశారు. వారు వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపుతూ, నూతన చైర్మన్ మరియు కమిటీ సభ్యులు ధర్మపరంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. దంతూరి మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని ప్రాంతంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులందరితో కలిసి సమిష్టిగా పనిచేసి ఆలయ పురోగతికి తోడ్పడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పట్ల గ్రామస్థుల ఐక్యత స్పష్టంగా కనిపించింది.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని 34, 35, 36 డివిజన్లలో రూ.199 లక్షలతో బ్రహ్మంగారి గుడి అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. 33, 34, 36 డివిజన్ వాసుల పరిసర ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మార్కెట్ పై ఆధారపడి ఉన్న కుటుంబాలకు సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## వెనుకబడిన వర్గాల విద్య కోసం ఎనలేని కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా మీర్ పేట్ బహుజన ఐక్య వేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మీర్ పేట్ చౌరస్తా లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోరెంకల నర్సింహ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, సమాజంలో అణగారిన జాతులకు విద్య అందడం కోసం పూలే జరిపిన ఆత్మగౌరవ పోరాటం మరువలేనిదని, సమాజంలో అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఎన్నో అవమానాలు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైన బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం తన జీవితాన్ని ధారా పోశారన్నారు. తన భార్యతో కలిసి దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి నాటి కుల ఆధిపత్య ఉన్మాదులకు సవాలు విసిరిన ధైర్యశీలి అని కొనియాడారు. జ్యోతిబాపూలే స్ఫూర్తితో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నాడు జ్యోతిబాపూలే ప్రజలందరికీ విద్య అందుబాటులో ఉండాలని ఆశిస్తే నేడు బిజెపి ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ, కాషాయకరణ చేసి అశాస్త్రీయ భావాలకు బీజం వేస్తున్నదని విమర్శించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, విద్య కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కమలానగర్ కాలనీలోని బి.ఆర్. అంబేద్కర్ కమిటీ హాల్ వద్ద విగ్రహాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళా విద్య కోసం పూలే చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదరి సురేఖ రమేష్, మాజీ టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కట్ట రేఖా లక్ష్మణ్, గజ్జల రామచందర్, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, జిల్లా విజయకుమార్, మాజీ ఎంపిటీసీలు శ్రీనివాస్ నాయక్, దిండు భూపేష్ గౌడ్, జమాల్పూర్ సునీత బాలరాజ్, ప్రభాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు లప్ప లక్ష్మణ్, పోతురాజు బాలకృష్ణ, గోపిరెడ్డి శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- త్వరలో జిల్లా ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్
- డ్రగ్స్ నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు : ఎస్పీ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** యువత చదువు, క్రీడలపై దృష్టి సారించి చెడు ఉజ్వలన భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని, వ్యసనాలకు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి డా బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బానిసల కోసం ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక డీ-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ ద్వారా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని. జిల్లాలో గంజాయి రవాణా దారులు గంజాయి విక్రేతలపై కేసులు నమోదు




చేయడం జరిగిందని అన్నారు. యువత డ్రగ్స్ పై అవగాహన లేకుండా సరదా కోసం తీసుకుంటూ కొద్దికొద్దిగా ఆ రొంపిలోకి దిగుతున్నారని వారికి అవగాహన వచ్చేసరికి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు పోలీస్ శాఖ తరపున పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి సమాచారం ఉన్న ప్రజలు బాధ్యతగా పోలీసులకు అందజేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.

# అన్నారంలో ఈనెల 13,14 తేదీలలో నిర్వహిస్తున్న మహిళా కూలీల రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి

- మహిళా కూలీల జిల్లా కన్వీనర్ రాచకొండ రాములమ్మ

**భువనగిరి, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దేవుని అన్నారంలో ఈనెల 13, 14 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని మహిళా కూలీల జిల్లా కన్వీనర్ రాచకొండ రాములమ్మ ఒక ప్రకటన ద్వారా కోరినారు. రోజురోజుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల మహిళలు అందులో వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధనలో నూటికి 80 శాతం పైగా మహిళలు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని అలాంట ఉపాధి హామీనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి కొత్త చట్టం తెచ్చి కూలీలకు కొత్త కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. రెండు పూటల ఫోటో, ఈ కేవైసీ సిస్టము తేవడం వల్ల చాలామంది కూలీలు రెండు మూడు కిలోమీటర్లు నడిచి పోయి పని కోసం ఫోటో దిగితే తమ ఫోటో ఈ కేవైసీలో రాకపోవడం వల్ల తిరిగి ఇంటికి వెళ్లడం వల్ల ఆ రోజు కూలిని కూలిపోతున్నారని అన్నారు. మరోపక్క పని ప్రదేశంలో మౌలిక వసతులు లేక అనేక మంది మహిళలు



వడదెబ్బతో చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలందరికీ ప్రధానంగా మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి డబ్బులు ఇవ్వకపోగా ఉపాధి హామీ జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే రెండు సంవత్సరాల నుండి జాబు కాడ కూడా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. గెలుపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇవ్వరు అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో వ్యవసాయ మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి ఉద్యమ కర్తవ్యాలను రూపొందిస్తారని ఈ క్లాసులకు జిల్లాలోని మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములమ్మ తెలియజేశారు.

# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి : పసునూరి బిక్షపతి చారి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలోని ఉన్నటువంటి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ జయంతి ఉత్సవాల్లో మహత్మ జ్యోతిరావు పూలే చేసినటువంటి సేవలు స్మరిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. సత్యశోధక సంఘాన్ని స్థాపించి, దేవుని దృష్టిలో అందరూ సమానమని సామాజిక సామరస్య కోసం పాటుపడిన వైతాళికుడు, కుల వ్యవస్థలోని అంతరాలను రూపుమాపేందుకు అహర్నిశలు కృషిచేసి, స్త్రీ విద్యకై పాఠశాలలను



స్థాపించిన దార్శనికుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఆశయ సిద్ధి కోసం మనమంతా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి విజయలక్ష్మి రాజు ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్యంగి కరుణానిధి, బిజెపి ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్, మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్టి మోర్చా అధ్యక్షులు శీను నాయక్, బిజెపి ఉపాధ్యక్షులు కుందనం లత శ్రీ, బీజేవైఎం జిల్లా నాయకులు మన్నెం రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ప్రభాకర్, కోట్ల గోపాల్, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

# చిన్నకాపర్తిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయడమే లక్ష్యంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక రైతులకు పెద్ద ఊరట లభించినట్లయింది. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు: మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహా మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి మాట్లాడుతూ, ధాన్యం సేకరణ సజావుగా సాగాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాలు లేకుండా ఎండబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. గ్రామ రైతాంగానికి అండగా ఉంటాం చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ మాట్లాడుతూ, తమ గ్రామ రైతులకు ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, రైతు నాయకులు, మార్కెట్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం పట్ల గ్రామ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.



## అడ్డంకులు అడ్డుకాలేవు హోప్ సేవలు భేష్....

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు మరవలేనివి అని, సమాజానికి తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,హోప్ సేవలు భేష్ అని అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు అభినందించారు... ప్రతి వారం నిర్వహించే అన్న దాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 179వ వారం అన్న వితరణ కార్యక్రమం గంగారంలోని హోప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విజకుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రదాలు వడ్డించారు ...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమాలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ యువనేత

**తుర్కయంజాల్, ఏప్రిల్ 11:** తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నక్క జంగయ్యగౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుడు కొంతం వెంకటరెడ్డి (జానీ) తానున్నానంటూ అండగా నిలిచారు. కాలేయం సమస్యతో బాధపడుతున్న జంగయ్యగౌడ్ కుమార్తె అనూషకు వైద్య ఖర్చుల నిమిత్తం జానీ రూ.15వేలు ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న జంగయ్య కుటుంబానికి తనవంతు సాయం అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొంతం యాదిరెడ్డి, జెనిగె విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల సెంటర్లో గల మహనీయుల విగ్రహాల వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే జయంతినిపోకల దేవదాస్ మహనీయుల విగ్రహాల నిర్మాణ ప్రతిష్ట నిర్వాహకులు ఆధ్వర్యంలో పందిరి గీతరమేష్ మున్సిపల్ చైర్మన్, గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులుమున్సిపాలిటీ వైస్ చైర్మన్ గురుకులం ప్రిన్సిపల్ గాదె లింగస్వామి,ఐదేశపాక రాజేశ్, పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు కౌన్సిలర్స్ కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, కోనేటి ఎల్లయ్య, బొబ్బిలి సందీప రామ్ రెడ్డి ఎస్.కె షబానా అజీమ్,నాయకులు గాలి లింగయ్య, మంచాల గణేష్, కోనేటి కృష్ణ, దాసరి నరసింహ, కొల్లోజు శ్రీను, అవిరెడ్డి సుందర్, పాల మోషే, నోముల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదిక కు వాటర్ రిఫ్రిజిరేటర్ బహుకరణ



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని దిర్శనపల్లి రైతు వేదికకు అదే గ్రామానికి చెందిన పరకాల ధర్మారెడ్డి సతీమణి మాధవి మొదటి వర్ధంతి సందర్భంగా వాటర్ రిఫ్రిజిరేటర్ అందజేశారు.గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం వేసవిలో చల్లని నీరు అందుకొనుటకు రిఫ్రిజిరేటర్ అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ధర్మారెడ్డి,వేదాంశ్ రెడ్డి అస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కాపర్తి లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ ఈరోజు మహిళలు ఉన్నత చదువులు చదువుతున్నారంటే ఆరోజు పూలే సావిత్రిబాయి ఉపాధ్యాయు రాలుగా పూలే తీర్చిదిద్ది అన్నగారిన వర్గాల కు విద్య నేర్పించినాడు. వారి వెంట వార్డు సభ్యులు కురు యాదయ్య జల ప్రశాంత్ సాగర్ల నాగరాజు నీలకంఠం లింగస్వామి నూతి వెంకన్న బుంగపట్ల తిమ్మయ్య మోర శీను పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## నూతనకల్‌లో బడిబాట కార్యక్రమం



**నూతనకల్ క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంపు కొరకు పాఠశాలల పట్ల అవగాహన కల్పించేందుకు "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి బాలబాలికకు విద్య హక్కు ఉందని అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఫీజులు లేకుండా నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాం వంటి సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస రామ్ కుమార్ రెడ్డి, ఇరుగు సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**తుర్కయంజాల్, ఏప్రిల్ 11:** పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. 2026 మహిళా రైతుల సంవత్సరం సందర్భంగా మహిళా రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బి.ఎల్లేశ్, ఎస్కే ముజీబ్, ఆర్.దేవేందర్, ఎన్.పద్మ, ఆర్.అండాలు, ఎ.అంజమ్మ, బి.సత్తమ్మ, ఎండీ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మనమంతా పాటుపడాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా మొదటి రోజులో ఈ-వేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్ ను బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని 6 డివిజన్లలో లూప్ సస్టైనబులిటీ సంస్థ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ప్రతి కలెక్షన్ కేంద్రానికి ప్రత్యేక ఇన్‌చార్జ్‌ను నియమించి, సేకరించిన ఈ-వేస్ట్ వివరాలను యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది. ఈ డ్రైవ్‌లో పాల్గొని ఈ-వేస్ట్ అందజేసిన పౌరులకు రివార్డ్ పాయింట్లు అందచేయడం జరిగింది. ఈ పాయింట్లను ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎన్‌జీఓలు మరియు ఇతర ప్రదేశాలలో రీడీమ్ చేసుకొని కొనుగోళ్లపై డిస్కౌంట్లు పొందే అవకాశం కల్పించబడింది. ఈ కలెక్షన్ డ్రైవ్‌లో అన్ని కేంద్రాలలో పౌరులు ఉత్సాహంగా పాల్గొని ఈ-వేస్ట్ అందజేసి రివార్డ్ పాయింట్లు పొందారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డీఈఈ అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి, సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్ల కృషిని ప్రశంసించారు. అలాగే పౌరులతో మాట్లాడి ఈ-వేస్ట్‌ను సురక్షితంగా నిర్వహించడం, పునర్వినియోగం, రీసైక్లింగ్, యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.



# సామాజిక న్యాయసాధనకు సారథి మహాత్మా జ్యోతిభా పూలే

- చట్టసభల్లో బీసీలకు కనీసం 27 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే..
- ఎస్సీ ఎస్టీ లతో పాటు బీసీలకు చట్టసభల్లో హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయకముందే వర్టికల్ గా మహిళా రిజర్వేషన్లా?
- మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా తప్పనిసరి లేకపోతే కేంద్రంపై న్యాయపోరాటం: బీసీ రాజ్యాధికార సమితి హెచ్చరిక

**హైదరాబాద్, ఏ11 ఏప్రిల్ , క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి ప్రముఖ నాయకులు జూబ్లీహిల్స్ ఫిలింనగర్‌లోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పూలే దంపతులు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ త్వరలో అమలుకు రానున్న మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం తీవ్రమైన అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సబ్ కమిటీని ఏర్పాటు చేసి కేంద్రంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు.., కేంద్రప్రభుత్వం సైతం బీసీలకు కనీసం 27 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు సాధ్యమయ్యేలా, మహిళా రిజర్వేషన్లలో మహిళలకు సబ్ కోటా సాధ్యమయ్యేలా చూడాలన్నారు.. లేనిపక్షంలో బీసీలు న్యాయపరమైన మరియు ప్రజాస్వామ్య పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకముందే మహిళలకు 33 శాతం వర్టికల్ రిజర్వేషన్లు అమలు చేయడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లే బీసీలకు కూడా కనీసం 27% నుంచి గరిష్ఠంగా 50% వరకు చట్టసభల రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ద్వారా పెరిగే అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మహిళా రిజర్వేషన్లలో తప్పనిసరిగా బీసీ మహిళలకు ప్రత్యేక సబ్కోటా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక వ్యూహంతో బీసీలు, బీసీ మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ తులసి శ్రీమన్, ముఖ్య కార్యదర్శి పోశాల సరస్వతి, ఫిలిం నగర్ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బీసీ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలని సంకల్పం వ్యక్తం చేసారు.



# సమానత్వంకై పూలే కృషి చిరస్మరణీయం

**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

**మంచిర్యాల ఏప్రిల్ 11 క్రైమ్ మిర్రర్):** సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తదితరులతో కలిసి జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిబాపూలే చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారువిద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించి ఆయన చేసిన కృషి నేటికీ మార్గదర్శకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, అభివృద్ధి సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మందమర్రిలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 11( క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను మందమర్రి ఏరియాలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ అధ్యక్షత వహించారు. అనంతరం జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య ప్రోత్సాహానికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్ (కన్వీనర్), ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ మహమ్మద్ అక్బర్ అలీ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్. రమేష్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, ఎస్.ఈ (సివిల్) ఎస్. శ్రీధర్, అడిషనల్ మేనేజర్లు మహమ్మద్ ముస్తఫా, పి. రాజు, పి. శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ మోసాలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ నరసింహారాజు**



**బాలానగర్, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** నేటి బాలలే రేపటి పౌరులు.. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు పిలుపునిచ్చారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం నేటి డిజిటల్ కాలంలో చాలా ముఖ్యమని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయటం, వ్యక్తిగత సమాచారాన్ని (పాస్‌వర్డ్‌లు, చిరునామా) సోషల్ మీడియాలో షేర్ చేస్తే వచ్చే ఉపద్రవాలు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలను బాలానగర్ సిఐ నర్సింహా రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పుడూ బలమైన, ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్‌ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు.

సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిల్‌లు, మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఫోటోలు, వీడియోలు, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ వినోద్ కుమార్, టీచర్స్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు

**1.10 కేజీల ఎండు గంజాయి... ఒక సెల్ ఫోన్ స్వాధీనం**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** సనత్ నగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల రామాలయం సమీపంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడన్న పక్క సమాచారం మేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 1.10 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, మేడ్చల్ ఆదేశానుసరం, ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా పాతలోత్ దుర్గా ప్రసాద్(24) వద్ద ఉన్న బ్యాగుని సోదా చేయగా అందులో 1.10 కేజీ ల ఎండు గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అతని వివరాలు అడుగగా! అతని పేరు పాతలోత్ దుర్గా ప్రసాద్, తండ్రి రాములు, రామకృష్ణ నగర్, అస్బెస్టాస్ కాలనీ నివాసం ఉంటున్నానని తెలిపాడు. అతను ఈ గంజాయి ని మహారాష్ట్ర లోని పర్లీలో ఒక గుర్తుతె లియని వ్యక్తి వద్ద రూ. 25,000 లకు విక్రయించానని, దానిని ఇక్కడ అవసరం ఉన్నవారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతానని తెలిపినాడు. అతని వద్ద లభించిన గంజాయిని, మొబైల్ ఫోన్ ను స్వాధీనపరచుకొని, కేసును నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

# అనగారిన వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను, వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జ్యోతి రావు పూలే

**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** అనగారణ వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను వారి హక్కుల కోసం పోరాడిన ఏకైక వ్యక్తి జ్యోతిరావు పూలే అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తా లో నిర్వహించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిధిగా హాజరై పూలే చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్య, సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం నేటికి ఆదర్శమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో పూలే సిద్ధాంతాలను బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా బిసి రిజర్వేషన్లు అమలు చేస్తు నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణ, బి సి నాయకులు చిలుక ప్రకాష్, నారాయణ, సూర్య నారాయణ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిట్లంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతినీ శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన సేసిన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,కుల సంఘాల నాయకులు,మేధావులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్లోని పద్మ పూజిత ఫైనాన్స్ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో


**ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**



**ఎల్బీనగర్ ఏప్రిల్ 11,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎల్బీ నగర్ లోని పద్మ పూజిత ఫైనాన్స్ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాల్లో యువత ముందుండాలని పవన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మ పూజిత ఫైనాన్స్ కలెక్షన్ మేనేజర్ షేక్ అబ్దుల్ కరీం, శివకుమార్, రామస్వామి మరియు బిజెపి నాయకులు డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్క నాగరాజు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఐ ఎన్ టి సి కూకట్ పల్లి అధ్యక్షుడు కర్క నాగరాజు జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ హాజరయ్యారు. నాగరాజుకు పూలమాల వేసి శాలువా కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రమేష్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కర్కెపెంటయ్య, లక్ష్మయ్య, తూము వేణు, ప్రతాప్ రెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, శివ చౌదరి, ఇజాజ్, అస్లాం, గోపాల్ చౌదరి, బాలరాజు, అక్బర్, శేఖర్, శివా, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వానికి జ్యోతిగా నిలిచిన మహాత్మా పూలే ఆశయాలు

**తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఘన నివాళులు**



**బాలానగర్, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాలు, మహిళల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కూకట్ పల్లి కన్వీనర్ సబియా పేర్కొన్నారు. శనివారం మహాత్మా పూలే జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంతి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబియా మాట్లాడుతూ, విద్యనే సమానత్వానికి అత్యంత శక్తివంతమైన ఆయుధంగా భావించిన పూలే, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించేందుకు అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, బాలికల పాఠశాలలను స్థాపించి, సమాజంలో ఉన్న వివక్షలను సవాల్ చేసిన తొలి సంస్కర్తలలో ఆయన ఒకరని కొనియాడారు. అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడిగా, సామాజిక న్యాయం సాధనలో మార్గదర్శకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య లేకపోతే విముక్తి లేదనే పూలే ఆలోచన నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సబియా అన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఇకపోతే, ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు కూడా సమాజంలో అణగారిన వర్గాలకు సేవలు అందిస్తూ పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రజా ఆరోగ్యం, మహిళల సంక్షేమం, బాలల సంరక్షణ వంటి రంగాల్లో తమ సేవలు మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహాత్మా పూలే చూపిన దారిలోనే నడుస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధన కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, మారుత, సోమలత, సంగీత, ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొని పూలేకు ఘన నివాళు లర్పించారు.

# హెచ్‌ఏఎల్ ఓబీసీ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు



**బాలానగర్, ఏప్రిల్ 11 (క్రైమ్ మిర్రర్) :** సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం, మహిళా విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని హెచ్‌ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ కొనియాడారు. శనివారం హెచ్‌ఏఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు:**

సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ హాజరుకాగా, గౌరవ అతిథులుగా హైదరాబాద్ అవినిక్స్ ఈడీ రామ్మోహన్ రావు, సిఓపి చీఫ్ మురళీకృష్ణ, లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు విచ్చేశారు. వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

**మహిళా సాధికారతకు పూలే స్ఫూర్తి:**

ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు ఎందరో మహనీయుల పోరాట ఫలితమని గుర్తుచేశారు. "దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుంది. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం," అని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి ఓబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి:**

కార్యక్రమంలో ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఓబీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలి, ఎన్సీఎల్ సర్టిఫికేట్ పొందడానికి వార్షిక ఆదాయ పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలి, ఓబీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఓబీసీ అభ్యర్థులకు వయో పరిమితిని 5 ఏళ్లకు సడలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వెంకటాద్రి, ఆర్. వెంగళ్ రావు, కర్క నాగరాజ్, జీవన్, శ్రీనివాస్ బాబు, విజయ్ ప్రసాద్‌తో పాటు ఓబీసీ ఆఫీస్ బేరర్లు మధు సూధన్, చలం, కేవీ రవికుమార్, చంద్రశేఖర్, భూపాల్, భాగ్య లక్ష్మి, సాయికుమార్ గౌలికర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**ఘనంగా నివాళులర్పించిన మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీ నగర్ ఏప్రిల్ 11,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎల్.బి నగర్ నియోజకవర్గం, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కామినేని చౌరస్తా వద్ద మహనీయుడు జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా విద్యా విస్తరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన కృషి అమోఘమని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య అందించడం ద్వారా సమాజాన్ని మార్పు దిశగా తీసుకెళ్లిన మహోన్నత సంస్కర్తగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు గుండె కిరణ్ కుమార్,కొత్త దామోదర్ గౌడ్, బొమ్మ రఘురాం నేత,శ్రీధర్ మరయు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిసి ఐక్యవేదిక బీసీ కులాల సంఘాల అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యాలయం వద్ద మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో సత్కరించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర సాతారా జిల్లాలో గోవిందరావు పూలే చిన్నబాయి దంపతుల కు జన్మించారు. ఆనాటి కట్టుబాట్లకు సంస్థానా ధీశూల దౌర్జన్యాలకు భరించి బానిసత్వ పేదలు అష్ట కష్టాలుబ్రతుకుల్లో ఉన్న సమయం జ్యోతిరావు పూలే రూపంలో ఒక సామాజిక విప్లవ ఉద్యమ వీరుడు జన్మించడం గొప్ప విశేషం మహాత్మపూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి స్వయంగా చదువు చెప్పి మహిళలకు ముఖ్యంగా ఉన్న సమస్యలపై , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టి అందరూ ఆడపిల్లలు కూడా చదువుకునాలనీ సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయ మహిళగా తీర్చిదిద్ది చదువు నేర్పించి మహిళలకు అంతవరకు చదువు అనేది లేకుండా చేసిన సంస్థానా ధీశూల బ్రిటిష్ వాళ్ల దౌర్జన్య కాండ అదే విధంగా ముస్లిం రాజులకు కూడా ఎదురు తిరిగి పోరాడి ఆడపిల్లలకు చదువు చెప్పిన ఘనత పూలే భార్య మహాత్మ పూలే కి దక్కుతుంది అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కూడా భారతదేశంలో కులం పేరుతో మతం పేరుతో పేదరికంతో మగ్గుతున్న ప్రజలు దాన్ని ఈడ్చుకుంటూ ఉంటే మన నాయకులు విద్య వైద్యం రాజకీయ సామాజిక ఆర్థిక ఎలాంటి న్యాయం జరగకుండా కేవలం డబ్బున్న వాళ్ళే అధికారం ఉన్నవాళ్లే దోచుకుని దాచుకుని జీవిస్తున్నారు సామానత్వ పోరాటంలో సంఘుసంస్కర్త మాత్మ జ్యోతి రావు పూలే ని జ్ఞాపకం తెచ్చుకుంటూ ఉద్యమిద్దాం, రండీపోరాటం చేద్దాం అధికారం సాధిద్దాం అన్నిటికీ నిలబడదామని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన పేద బడుగు బలహీన వర్గాలైన బహుజనులకు విద్య వైద్యం కనీస అవసరాలకులను నోచుకోలేని చేతినిండా పని కడుపునిండా అన్నం అనే సిద్ధాంతంతో ఎంతోమంది సామాజిక విప్లవకారులు ముందుకు వచ్చిన నక్సలైట్ల రూపంలో ఉన్న పేదల కోసం పోరాడిన వాళ్ళని కూడా మట్టు పెట్టడం అనేది జరుగుతుంది కాబట్టి బహుజనులారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదర సోదరీమణులారా ముందుకు రండి మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క అడుగుజాడల్లో ఆయన చూపిన దారిలో ఐక్యమత్యంగా పోరాడి ఏకమై అధికారం సాధిద్దాం మన ఓట్లు మనం వేసుకుందామని బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సాయన్న పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం మాజీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సలహాదారు కృష్ణమోహన్ బిసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యువజన అధ్యక్షుడు కొంటూ సుమన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి మాధవరావు ముఖ్య సలహాదారు కృష్ణమోహన్ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జన్మదినాన్ని గొప్పగా ఘనంగా జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే బాటలో ఉద్యమిథం నినాదాలతో జరుపుకున్నారు కొంటూ సుమన్ తన సందేశంలో యువతకు పిలుపునిస్తూ మనకు ఈ కాలంలో కూడా జరుగుతున్న అన్యాయాలు ఎదిరించి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం అని పిలుపునివ్వడం జరిగింది.

